# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 26 | మార్చి | 2025 | పేజీలు: 6





**రాజంపేట కొత్త తహసిల్దార్‌గా సతీష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ** 2


# ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు కొనుగోలు కేంద్రాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న యాసంగి సీజన్ లో 26 వేల ఎకరాల వరి పంట సాగు చేసినందున సుమారుగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు 5.63టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు. అలాగే ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. ధాన్యం వచ్చిన ప్రాంతాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచనలు చేశారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రం లో రైతులకు త్రాగునీరు, ఓఅర్ ఎస్ ప్యాకేట్స్, ఎండా తీవ్రతకు తగిన టెంట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సరిపడా తేమ యంత్రాలు, ప్యాడి క్లినర్స్ అందజేయాలని కోరారు. జిల్లాకు కేటాయించిన ప్యాడి క్లినర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని అలాగే గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యానికి క్వింటాలు కు కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి గాను రూ.2,320/-, కామన్ రకానికి రూ. 2,300/- మరియు సన్న రకం వడ్లకు చెల్లించాల్సిన 500/- బోనస్ కొరకు రైతులు తమ ధాన్యం వివరములను ట్యాబ్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని 24 గంటలలో వారి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించాడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468-220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.



### మా పంటలు పొలాలను

# కాపాడండి సబ్ కలెక్టర్ మేడం

## సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 25.** బాన్సువాడ పట్టణంలో హాస్గుల్ గ్రామ రైతు ఇసుక మాఫియా వల్ల తమ మామిడి పంట తో పాటు ఇతర పంటల సైతం నాశనమైతున్నాయని ఇసుక మాఫియాను అడ్డుకోవాలని సబ్ కలెక్టర్ కిరణ్మయికి సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. రైతు మాట్లాడుతూ తమ మామిడి పంట చేతి కంది వస్తున్న సమయంలో ఇసుక మాఫియా తమ పంటను నాశనం చేస్తున్నారంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు ఇసుకతో పాటు తమ మామిడికాయలను సైతం సంచులలో నింపు నింపుకుని వెళ్లడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని, ఇసుక ట్రాక్టర్లు నడుస్తుండడం వల్ల డాక్టర్ల ద్వారా వచ్చే దుమ్ము మామిడికాయలపై పడి తమ పంట సరిగా ఎదగలేక పోతుందని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక దందా నిర్వహిస్తున్న వారు మధ్యాహ్నం సమయంలో మంజీరా నుండి ఇసుకను ప్లాట్ లలో


..మిగతా 6లో


# డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**సదాశివ నగర్. మార్చి 25 (ప్రజా జ్యోతి).** సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నంది ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ నందు డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు కోర్సు పూర్తి చేసుకుని కళాశాలను వీడుతున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు కాలేజీతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. శోభారాణి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాలకు ఆస్తి లాంటి వారని, కళాశాల పేరును నిలబెట్టేవారని తెలిపారు విద్యార్థులు ప్రతికూలతలను అనుకూలతలుగా



మలచుకొని లక్ష్యం దిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఆద్యంతం భావోద్వేగంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటుగా



కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ సీ హెచ్.మీన, డా. డి.శ్రావణి,అధ్యాపకులు పాల్గొన్నారు.విద్యార్థులు నృత్యాలతో సందడి చేసారు.



## రసవత్తరంగా సాగిన సాటాపూర్ వారాంతపు సంత వేలం పాట

**రెంజల్, మార్చి 25(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని సాటాపూర్ గ్రామంలో గల వారాంతపు సంత వేలం పాట మంగళవారం రోజున గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇద్దరు వ్యక్తులు 50 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో సర్కారు వారి పాట ఐదు లక్షల రూపాయలతో మొదలై రసవత్తరంగా కొనసాగిన ఈ వేలం పాట నువ్వా నేనా అన్నట్టుగా మారింది. చివరకు తొమ్మిది లక్షల 43 వేల రూపాయలకు నీలా గ్రామస్తులు మోహినూద్దిన్ కైవసం చేసుకున్నారు. ఈ వేలం పాట ఒక సంవత్సరం వరకు కొనసాగనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ తెలియజేశారు.



## మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి ఏసిపి శ్రీనివాస్

### నీలా జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన ఏసిపి,రూరల్ సిఐ.

**రెంజల్, మార్చ్ 25(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని నీల గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం రోజున బోధన్ ఏసిపి శ్రీనివాస్, రూరల్ సిఐ విజయ్ బాబు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు ఏ లాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా రాసి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఎవరు గుంపులు గుంపులుగా తిరగరాదని ఒకవేళ పరీక్ష కేంద్రాలకు ఆటంకం కలిగించినట్లయితే వారిపై సరే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అనంతరం వారిని పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్ ఉపాధ్యాయులు ప్రవీణ్, ఆనంద్, కాజా, ఉమేష్, అనిల్, లావణ్య,గంగాధర్, లక్ష్మి,సిరాజుద్దీన్,పద్మ,సుధా తదితరులు పాల్గొన్నారు.పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట కొత్త తహసిల్దార్‌గా సతీష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**రాజంపేట మార్చి 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కొత్త తహసిల్దార్‌గా సతీష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు సల్మాన్‌లు తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ విషయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సానుకూలంగా ఉన్నారని తహసిల్దార్‌కు గుర్తు చేశారు.తహసిల్దార్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, అందరి సహకారంతో మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పెట్రో కార్, బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** విధి నిర్వహణలో ఉండి తక్షణమే స్పందించి మగ శిశువును సంరక్షించిన పెట్రో కార్, బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం అభినందించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం తేది 24-03-2025 నాటి రోజున కామారెడ్డి పట్టణంలో గల వీక్లీ మార్కెట్ సమీపములో, అందాజ మధ్యాహ్నం 12:30 గం.ల సమయములో కొందరు వ్యక్తులు ఏదో విషయనికై గొడవ పడుతున్నారని సమాచారం రాగా, పట్టణ పోలీస్ స్టేషన్లో పెట్రో కార్ లో డ్యూటి చేస్తున్న ఏఎస్ఐ రంగారావు, పిసి వెంకటేష్ సిబ్బంది వెంటనే అట్టి ప్రాంతానికి వెళ్లి విచారణ చేయగా, వారిలో ఒకరికి పుట్టిన మగ శిశువు వేరే వారికి అమ్మగా వచ్చిన డబ్బుల విషయంలో గొడవ జరుగుతుందని తెలుసుకొని, వెంటనే ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలియజేసి, డిసిపిఓ కామారెడ్డి కి తెలియపరచగా, వారు వచ్చి విచారణ చేయగా విచారణలో భాగంగా క్యాసంపల్లి గ్రామానికి చెందిన పల్లపు రాజమణి, నర్సింలు అనే వారికి పుట్టిన మగ బిడ్డను తేదీ 19-03-2025 నాడు మధ్యవర్తుల అయిన పిట్ల వెంకటి, రాములు సమక్షంలో 55 వేల రూపాయలకు సిరికొండ మండలం లోని ఒక గ్రామానికి చెందిన భార్యాభర్తలకు అమ్మినారని తెలుసుకొగా, వెంటనే ఇట్టి విషయంలో కామారెడ్డి పోలీస్ స్టేషన్ లు విచారణ చేసి పుట్టిన బాబు ను అక్రమంగా కొనుగోలు చేసిన వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొని, డిసిపిఓ కు తదుపరి చర్యల నిమిత్తమై అప్పగించరు. అంతేగాక చిన్న బాబును అమ్మిన వారిపై, మధ్యవర్తులపై, పుట్టిన బాబు ను కొన్నవారిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంలో చాకచక్యంగా



వ్యవహరించి, పుట్టిన బాబు ను సంరక్షించిన ఏఎస్ఐ రంగారావు, కానిస్టేబుల్ వెంకటేష్, హెూం గార్డ్ బాలరాజ్, ఏ.ఆర్.పి.సి. లక్ష్మణ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించరు.పట్టణంలో, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ పార్టీలు, బ్లూ కోర్ట్ పార్టీలు 24/7 డ్యూటిలు నిర్వహిసున్నారు అని తెలిపారు.ఎవరైనా చిన్న పిల్లల అమ్మడం కాని కొనడం యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ





## బల్ల ఆంజనేయులు సేవా కార్యక్రమం

**రాజంపేట మార్చి 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో బల్ల ఆంజనేయులు సేవా కార్యక్రమం ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాల కోసం రంజాన్ కిట్ల పంపిణీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సుమారు 200 పేద ముస్లిం కుటుంబాలకు బియ్యం, పప్పు, నూనె, చక్కెర, షేమియా వంటి నిత్యావసర సరుకులతో కూడిన రూ. 2 లక్షల విలువైన రంజాన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో బల్ల సాయితేజ పాల్గొని కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బల్ల సాయితేజ మాట్లాడుతూ, "పేద ముస్లిం కుటుంబాలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో సౌహార్ద్ర వాతావరణాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు తోడ్పడతాయి" అని సంతృప్తి వ్యక్తం చేశారు. సమాజ సేవలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గుర్రం రవికుమార్, జింక భాస్కర్, తోడెంగల ఆశయ్య, మీర్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా సామాజిక సామరస్యానికి ఉదాహరణగా నిలిచిందని పలువురు ప్రశంసించారు.

### సాటాపూర్ గ్రామపంచాయతీని

# ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎల్పిఓ



**రెంజల్, మార్చ్ 24(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామపంచాయతీని మంగళవారం రోజున డిఎల్పిఓ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి మాసం పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఇంటి పన్ను వసూలు పై ప్రత్యేక దృష్టి చూపాలని ఆయన ఆదేశించారు. అలాగే గ్రామంలో నీటి సమస్య ఉందా అని అరా తీశారు. గ్రామపంచాయతీలో ఏలాంటి సమస్యలు ఉన్న పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఇప్పటివరకు గ్రామంలోని 90 శాతం ఇంటి పన్ను వసులను పూర్తి చేయడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో రఫీక్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించండి

## అభయ జ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు లత



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 25.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 31 వ వార్డు, ఇస్లాంపూరలో భవాని రోడ్లో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న స్థలంలో పల్లె ప్రకృతి వనం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అభయ జ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నంగునూరు లత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 31 వ వార్డులో గతంలో మునిసిపల్ కార్మికులు ఉండేందుకు ఇక్కడ గృహాలు నిర్మించారాని, అందులో ఎవరు లేకపోవడంతో ఆ తర్వాత ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రాథమిక పాఠశాల నిర్మించి విద్యా బోధన చేసే వారని ప్రస్తుతం అది కూడా నడవడం లేదని, ఆ భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఆ భవనాన్ని తొలగించి ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వార్డు ప్రజలు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో ప్రజావాణిలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేశానని ఇప్పటికైనా కలెక్టర్ దృష్టి సారించి ఆ స్థలాన్ని ఉపయోగం లోకి తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు.



# స్కావెంజర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలి

## టీపీటీఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల లింగం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్లకు వెంటనే గౌరవ వేతనం చెల్లించాలనీ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో కేవలం సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మూడు నెలలకు మాత్రమే ఒక సారి వేతనాలు చెల్లించడం జరిగిందన్నారు. డిసెంబర్ మాసం నుండి చెల్లించాల్సి ఉందన్నారు. ఒక వైపు మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం ముగియనుంది. ఇంతవరకు నిధులు పాఠశాలలకు విడుదల కాలేదనీ, పాఠశాలలలో స్కావెంజర్ల సేవలు లేనిదే పాఠశాల నిర్వహణ కష్టంగా ఉంటుందనీ, ప్రతి పాఠశాలలో అటెండర్ పోస్టులు లేవు. అటెండర్ లేని చోట అన్ని పనులు చేసుకోవాలంటే ప్రధానోపాధ్యాయులకు తలకు మించిన భారంగా మారిందన్నారు. ఒక పాఠశాలలో ఆవరణ, తరగతి గదులు శుభ్రం చేయడం,తాగు నీరు ఏర్పాటు చేయడం, మరుగుదొడ్ల నిర్వహణ, చెట్ల పెంపకం లాంటి పనులు తప్పనిసరి చేయడం వీటితోపాటు ఇతరత్రా పనులు కూడా చేయవలసి ఉంటుందన్నారు. ప్రతి పాఠశాల పచ్చదనం పరిశుభ్రతతో ఉండాలనేది సామాజిక సూత్రం అని పేర్కొన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల వ్యక్తిగత ఆరోగ్యం, చుట్టూ ఉన్న పరిసరాల మీద ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, పరిసరాల సంరక్షణ మొదలగు అంశాలు చిన్ననాటి నుండే అవగాహన కల్పించాలి. ఇవన్నీ విద్యార్థులు నేర్వాలంటే పాఠశాలలలో ప్రత్యేకంగా అలవాటు పడాలి. ఇవన్నీ సాధ్యం కావాలంటే ప్రతి పాఠశాలలో స్కావెంజర్ల సేవలు తప్పనిసరి అన్నారు. గతంలో ప్రతి పాఠశాలలో పాఠశాల నిర్వహణ కోసం స్కావెంజర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విద్యార్థుల సంఖ్యను బట్టి స్కావెంజర్లను నియమించుకొని, నెల నెలా గౌరవ వేతనాలు చెల్లించడం జరిగింది. స్కావెంజర్లతో పాఠశాలలకు చాలా మేలు కూడా జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతి పాఠశాలలలో స్కావెంజర్ల అవసరం గుర్తించి, విద్యార్థుల సంఖ్యను బట్టి గౌరవ వేతనం నిర్ణయించి, స్కావెంజర్ల నియామకం చేశారు. మొదటగా వీరికి మూడు నెలల అనగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలకుగాను మూడు నెలల మాత్రమే గౌరవ వేతనం విడుదల చేయడమైనదన్నారు. ప్రస్తుతం డిసెంబర్ మాసం నుండి నిధులు విడుదల చేయకపోవడం మూలంగా గౌరవ వేతనం మీద మాత్రమే ఆధారపడి ఉన్న స్కావెంజర్లకు ఇబ్బందిగా ఉంది. ఎప్పుడు వేతనాలు అందుతాయో అని ఎదిరి చూస్తున్నారు. ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగియనుంది. మార్చి



31 లోపు వేతనాలు చెల్లించాలి. కావునా విద్యా శాఖ తొందరగా నిధులు విడుదల చేస్తే, ప్రధానోపాధ్యాయులు వెంటనే స్కావెంజర్లకు చెల్లించడానికి సమయం ఉంటుందన్నారు. కావునా ప్రభుత్వం వెంటనే స్కావెంజర్ల కు గౌరవ వేతనం విడుదల చేయాలని కోరుతున్నాం అన్నారు.

# మున్సిపల్ తైబజార్ వేలం రూ. 67.79 లక్షలు



**(ప్రజా జ్యోతి)ఆర్ సి బాన్సువాడ మార్చ్ 25** బాన్సువాడ మున్సిపల్ తై బజార్ వేలం మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. మేకల సంత రూ. 46.26 లక్షలు, రోజువారి సంత రూ. 9.02 లక్షలు, వారాంతపు సంత రూ. 12.31 లక్షలు, దాఖల చిట్టి రూ. 20 వేలకు శంషేర్ ఖాన్, ప్రీతం రెడ్డి, జగన్మోహన్ రావు కాంట్రాక్టర్లు దక్కించుకున్నట్లు కమిషనర్ శ్రీహరి రాజు తెలిపారు.

# ప్రభుత్వానికి జుక్కల్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఏఎంసీ చైర్మన్ నాగ్ నాథ్ పటేల్



**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 25** బిచ్కుంద మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ప్రకటిస్తూ సోమవారం అసెంబ్లీ సాక్షిగా మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్రంలో ఆరు నూతన మున్సిపాలిటీ లుగా ప్రకటించారు.అందులో ఒకటి బిచ్కుంద కావడంతో బిచ్కుందను మున్సిపాలిటీగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా దిని కోసం ఎన్నికలు ముగిసిన నాటి నుండి నేటి వరకు అహర్నిశలు కృషి చేసిన జుక్కల్ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుకు బిచ్కుంద మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్ నాథ్ పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో మున్సిపాలిటీ లెని నియోజక వర్గం ఏదైన ఉందంటే అది కేవలం జుక్కల్ నియోజకవర్గం అని అందుకే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. అలాంటి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు ఎలాగైనా సరే నియోజక వర్గంలో అభివృద్ధి సాధించాలంటే అది కేవలం మున్సిపాలిటీ ద్వార మాత్రమే సాధ్యమని గ్రహించి తనపై నమ్మకంతో ఎమ్మెల్యేగా ఎన్నుకున్న ఈ ప్రాంతానికి గుర్తుండేలా ఏదైన సాధించి చూపెట్టలనే దృఢ సంకల్పంతో కంకణం కట్టుకొని అహర్నిశలు శ్రమించి చివరికి పట్టుదలతో మంత్రితో చర్చించి మున్సిపాలిటీ సాధించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.నియోజక వర్గం నేటి వరకు అభివృద్ధికి నోచుకోకపోవడం గతంలో ఎమ్మెల్యే లుగా గెలుపొంది చెలామణి అయిన వ్యక్తులు నియోజక వర్గ అభివృద్ధికి పాటుపడక పోవడంతో అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అదే గత సంవత్సరంలో నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ... పట్టుదలతో ముఖ్యమంత్రి, మంత్రులను సంప్రదించి చివరికి అసెంబ్లీ సాక్షిగా మంత్రి శ్రీధర్ బాబు ద్వార అసెంబ్లీలో మున్సిపాలిటీగా ప్రకటిస్తూ చేసిన ప్రకటన సందర్భంగా బిచ్కుంద ప్రజల కల నెరవేర్చిన ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి, మంత్రికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే షిండే

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 25** పెద్ద కొడపగల్ మండలంలోని కాస్లాబాద్ గ్రామానికి చెందిన సతీష్ యాదవ్ అనే సీనియర్ నాయకుడు కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మంగళవారం హన్మంత్ షిండే బాధితుడిని పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మద్నూర్ మాజీ సొసైటీ ఛైర్మన్ పాకాల విజయ్, సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ నూతన ఛైర్మన్ రామ్ పటేల్

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 25 సాలాబత్పూర్ మారుతి మందిరం దేవాదాయ ధర్మాదాయ శాఖ పాలక మండలి ఛైర్మన్ రామ్ పటేల్ ఎంపిక అయిన విషయం విధితమే పాలకవర్గం నియామకం పట్ల ఛైర్మన్ ఎంపికైన రామ్ పటేల్ మంగళవారం జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతారావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్ పటేల్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం ఎమ్మెల్యే నూతన ఛైర్మన్ రామ్ పటేల్ కు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.ఈ కార్యక్రమం లో సాయి పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మండ్లు స్వామి, విట్టల్, గురూజీ పాల్గొన్నారు.

# రైతుల ఆగ్రహం: రెండు లక్షల పైన రుణమాఫీ ఎక్కడ?

**రాజంపేట మార్చి 25 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో రైతులు రుణమాఫీ హామీలపై ప్రభుత్వం చేతులెత్తేసినట్లు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, రెండు లక్షలు దాటిన రుణాలున్న రైతులు “ఇది నీటి మూటల్లాంటి మాటలే” అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. “రుణాలు తీసుకోండి, మాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారు” అని రైతులు ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు.రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడంతో సగం మంది రైతులు రుణమాఫీ నుండి నిరాశ చెందారు. ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు రైతులు వ్యక్తిగతంగా రూ.50-60 వేల రుణం తీసుకున్నా, మొత్తం రూ.2 లక్షలు దాటితే మాఫీ లభించడం లేదు. “ఇది అన్యాయం. ఉమ్మడి కుటుంబాలను శిక్షిస్తున్నారు” అని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మొదట “రూ.2 లక్షల లోపు మాఫీ, పైన ఉన్నది కట్టండి” అని చెప్పగా, రైతులు అప్పు తెచ్చి బ్యాంకుల్లో జమ చేసినా ఫలితం శూన్యం.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేసింది. దాన్ని దాటి కాంగ్రెస్ రూ.2 లక్షల హామీతో అధికారంలోకి వచ్చింది. కానీ, రైతు భరోసా పథకంలోనూ వాగ్దానం చేసిన రూ.15 వేలకు బదులు రూ.12 వేలు మాత్రమే ఇస్తూ, మార్చి 31 నాటికి ఎకరానికి రూ.6 వేలు జమ చేస్తున్నారు. “ఓట్ల కోసం హామీలు, అధికారం వచ్చాక మరిచిపోతారు” అని రైతులు విమర్శిస్తున్నారు.ఫిబ్రవరి 27, 2025న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేయడంతో, నిరుద్యోగుల కోసం రాజీవ్ ఉపాధి వికాసం పథకం ప్రకటించారు. కానీ, రైతుల సమస్యలపై ఇంతవరకు స్పందన లేదు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ నిర్లక్ష్యం ప్రభుత్వానికి భారీ మూల్యం చెల్లించేలా చేస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. “ఇప్పటికైనా రూ.2 లక్షల పైన రుణమాఫీ చేయకపోతే, ఓటుతో సమాధానం చెబుతాం” అని రైతులు హెచ్చరిస్తున్నారు.



రైతు చిట్టమైనా శంకర్



రైతు బుస సింహం

# ఒకే దేశం, ఓకే ఎన్నిక బిజెపి దృక్కోణం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** ఒకే దేశం, ఓకే ఎన్నిక బిజెపి దృక్కోణంపై దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక పెద్దమ్మ ఫంక్షన్ హాల్లో బిజెపి కార్యకర్తల సమావేశంలో ఈ అంశంపై మంగళవారం చర్చించారు. పెద్దమ్మ కళ్యాణ మండపంలో బిజెపి మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి అధ్యక్షతన కార్యశాల (వర్క్ షాప్) లో నిర్వహించడం జరిగింది. వార్డు సభ్యుల నుండి ప్రధానమంత్రి ఎన్నిక వరకు అన్ని ఎన్నికలు దేశవ్యాప్తంగా కొంత వ్యవధిలోనే ఒకేసారి నిర్వహించడం ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు కోట్ల రూపాయల ఆర్థిక భారం తప్పుతుందని అన్నారు. ఈ ఎన్నికల ద్వారా దేశం ఆర్థికంగా ,రాజకీయంగా ఎంతో ఉపయోగకరం అని నివేదికలో అందజేసిందని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కొన్ని రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష నాయకులు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఈ విషయంలో ప్రతి బిజెపి కార్యకర్త ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా

# పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలి



## మండల ప్రత్యేక అధికారి ఎం. జ్యోతి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** మండలంలోని ఆయా గ్రామాలలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామపంచాయతీ అధికారులు సత్వరం పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి ఎం జ్యోతి అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సందర్భంగా మాట్లాడారు. గ్రామాలలో 100% పన్నులు వసూలు చేసి సంబంధిత ఖాతాల్లో జమ చేయాలని ఆదేశించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఒక్కరికి పని కల్పించే విధంగా సహకరించాలని ఆదేశించడం జరిగింది. అనంతరం దోమకొండలో తై బజార్ వేలం పాటను పర్యవేక్షించారు. ఇందిరమ్మ ఇల్లు మోడల్ నిర్మాణంను పరిశీలించారు. మండలంలోని ముత్యంపేట గ్రామంలో సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పీఏసీఎస్ సంఘ మహాజన సభ సమావేశం





## రుణమాఫీపై సభ్యుల నిలదీత

## అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్

**నాగిరెడ్డిపేట్ మార్చి25(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ – కిచ్చన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ మహాజన సభ సమావేశం మంగళవారం సొసైటీ గోదాంలోనిర్వహించారు.ఈ మహాజన సభాసమావేశం సంఘ అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మురళి 1-4-24 నుండి 15-3-25 వరకు అయిన జమ,ఖర్చులను చదివి వినిపించారు.ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి సొసైటీ వార్షిక నివేదికను చదువుతుండగా కొంతమంది సభ్యులు అడ్డు తగిలారు. సొసైటీ పరిధిలో చాలామందికి రుణమాఫీ కాలేదని అందుకు బాద్యులు ఎవరని ఎందుకు రుణమాఫీ కాలేదని రైతులు నిలదీశారు. సొసైటీ తప్పిదంవలనే తమకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ సందర్బంగా అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి కల్పించుకొని రుణమాఫీ కానీ రైతుల జాబితాను ఇప్పటికే ప్రభుత్వాన్ని పంపించామని ఈమహాజన సభలో తీర్మానం చేద్దామని తెలిపారు.సొసైటీ లో పోరపాటు జరగలేదని నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంక్ నుండి నివేదిక తీసుకొని ప్రభుత్వం రుణమాఫీ చేసిందని సభలో వివరించారు. ఇందులో సొసైటీ పొరపాటు ఎంతమాత్రం లేదని సీఈవో స్పష్టం చేశారు. వార్షిక నివేదిక పద్దులని సీఈఓ సభలో చదివి వినిపించారు.మహాజన సర్వ సభ్య సమావేశంలో అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

### ధాన్యం కొనుగోలు కేంద్రం యథావిధిగా కొనసాగించాలి

తాండూర్ సొసైటీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యథావిధిగా తాండూరు సొసైటీ పరిధిలోనే కొనసాగించాలని మహాజన సభ తీర్మానించింది. ఈ సొసైటీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రం పనిచేస్తుందని అన్నారు.కాగా ఈ కేంద్రాన్ని సొసైటీ పరిధిలో నుండి తొలగించి ఐకేపీ వారికి అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీకి బదిలీ చేయకుండా తాండూర్ సొసైటీ ద్వారానే కొనుగోలు కేంద్రం నడిపించాలని సభలో సభ్యులు తీర్మానించారు.ఈ విషయమై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకుపోయి కొనుగోలు కేంద్రం ఇక్కడే ఉండేవిదంగా ప్రయత్నం చేస్తానని చైర్మన్ గంగారెడ్డి తెలిపారు. అంతకుముందు ప్యాడీ క్లినర్ల కొనుగోలు చేసిన విషయం సభ్యులు ప్రశ్నించారు.అనంతరం సభ సజావుగా సాగింది.ఈ సంవత్సరం 59 లక్షల 83వేల రూపాయల బ్యాంక్ నిలువలు ఉన్నాయని సీఈఓ చంద్ర మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజదాస్,ప్రభాకర్,సంగయ్య,సంజీవులు,సొసైటీ ఉపాధ్యక్షుడు బాబూరావు పాలకవర్గ సభ్యులు రైతులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీలలో

# పడకేసిన పాలనా

**సదాశివ నగర్.మార్చి 25 (ప్రజా జ్యోతి)** సదాశివనగర్ మండలంలోని లోని వివిధ గ్రామాలలో.గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల దరికి చేర్చడంలో ముందుండే సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు లేకపోవడంతో గ్రామాల్లో పాలన పడకేసింది. ప్రజలు ఏదైనా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలంటే స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల అవసరం చాలా ఉంటుంది. అయితే వార్డు సభ్యుల నుంచి మొదలుకొని జడ్పీ చైర్మన్ వరకు కూడా ఎవరు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో వారు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార పంచాయతీ ఎన్నికల్లో పోటీ విషయం పక్కన పెడితే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు క్యాడర్ కు దూరంగా ఉంటున్నారని కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర వేదనకు గురవుతున్నారన్న ప్రచారం సాగుతోంది. గత ఎన్నికల్లో ఓటమి పాలైనా బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని విడిచి వెళ్ళలేదు. అయినా వారిని ఏకతాటిపైకి తెచ్చి దూరం కాకుండా చేసుకోవడంలో ముఖ్య నాయకులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో కూడా ఇదే పరిస్థితి ఉందని, బయటకు చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని కిందిస్థాయి క్యాడర్ చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో ధైర్యంగా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఉందన్న భావన కిందిస్థాయి క్యాడర్ లో ఉందన్న ప్రచారం సాగుతోంది.



## ఐదు చోట్ల డివైడర్లు

# ఏర్పాటు చేయాలి

**నాగిరెడ్డిపేట్,మార్చి25(ప్రజాజ్యోతి):** మండలంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణ పనులలో ఐదు చోట్ల డివైడర్ ను ఏర్పాటు చేయాలనీ సోమవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హైవే అధికారాలను గ్రామస్థులు,వ్యాపారస్తులు కోరారు. ఈ సందర్భంగా మండలంలో నూతన సర్వీస్ రోడ్డు వేయడం వల్ల డివైడర్లు లేకపోవడంతో గ్రామస్థులతో పాటు వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నామని .డివైడర్ లేకపోవడం వల్ల ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర వెళ్లి రహదారుని దాటవలసి వస్తుందని దాంతో వ్యాపారాలు నిలిచిపోతాయని ఇకనైనా ప్రజల సౌకర్యార్థం డివైడర్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా డివైడర్లు ఎక్కడ ఏర్పాటు చేయాలో గ్రామస్థులు తీర్మానం చేసి అందజేయాలని ఆ తీర్మానాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు అధికారులకు పంపి సమస్య పరిస్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాంట్రాక్టర్ సత్యనారాయణ తెలిపారు. అధికారుల నుంచి ఆదేశాల మేరకు డివైడర్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. అందుకు మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియేటర్ వద్ద,అంబెద్కర్ విగ్రహం సమీపంలో, బస్టాండ్ వద్ద, చీనూర్ రోడ్డు వద్ద, పోలీస్ స్టేషన్ సమీపంలో డివైడర్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# రూ.38 వేలు పలికిన మామిడి తోట వేలం

**నాగిరెడ్డిపేట్ మార్చి25(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద శివారులో గల విత్తనోత్పత్తి క్షేత్రంలో గల మామిడి తోటను మంగళవారం వేలం నిర్వహించినట్లు ఏడిఏ ఇంద్రసేన్ తెలిపారు.ఈ వేలంపాటలో 20 మంది పోటీ పడగా ఏల్లారెడ్డి గ్రామానికి చెందిన దాసరి సుధాకర్ రూ 38 వేల మామిడి తోట సొంతం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, విత్తనోత్పత్తి ఏవో కమలాకర్,ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ అనిల్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే

# సురేందర్ జన్మదిన వేడుకలు

**ఎల్లారెడ్డి, మార్చి 25, (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదిన వేడుకలు, మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అదిమూలం సతీష్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భారి కేక్ ను, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెలందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల డిసిసిబి డైరెక్టర్ కాసాల శ్రీనివాస్ రెడ్డి , ఎల్లారెడ్డి సొసైటి చైర్మన్ ఏగుల నర్సింల, నాయకులతో కలిసి కట్ చేసి ఒకరి కోకరు తినిపించుకున్నారు. ఆతర్వాత టపాకాయలు కాల్చి వేడుక చేసుకున్నారు. జన హృదయ నేత మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు అదిమూలం సతీష్ కుమార్ , జెలంధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల డిసిసిబి డైరెక్టర్ కాసాల శ్రీనివాస్ రెడ్డి, సొసైటి చైర్మన్ ఏగుల నర్సింలు, మాజీ కౌన్సిలర్లు భూంగారి రాము, ఎరుకల సాయిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అట్కురి బబ్లూ, ఇమ్రాన్ సాజిద్, కర్ణం అరవింద్ గౌడ్, జగన్ గౌడ్, బర్కత్, అబ్దుల్ అలి, నాగం సురేందర్, నాగం రాజయ్య, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓ.బి.జి.వైద్య పోస్ట్ నియామకం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ పరిధి లో ప్రసూతి మరియు స్త్రీ వైద్య నిపుణుల పోస్టు ఒకటి ఖాళీ కలదు. బాన్స్ వాడ లోని ఏరియా ఆసుపత్రిలో గల సీమాంక్ కేంద్రంలో పని చేయుటకు ఎం.బి.బి.ఎస్. తో పాటు ఓ.బి.జి./ గైనిక్ అర్హత కలిగి ఉండి ఆసక్తి గల వైద్య అభ్యర్థులు తేదీ.26.3.2025 నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, కలెక్టరేట్ రూమ్ నంబర్.105 , కామారెడ్డి లో మౌఖిక ఇంటర్వ్యూ కు మధ్యాహ్నం 3-00 కు హాజరు కావాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# దోమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు అంగన్వాడీల ధర్నా





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25.** అంగన్వాడీలను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ. ఫ్రీ ప్రైమరీ సెక్షన్స్ నిర్వహించవద్దని దోమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టులో 12 గ్రామాలలో అమలు చేయుటకు అధికారులు ఉత్సాహం చూపించడం సరైనది కాదని ఈ సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ యూనియన్. సిఐటియు. కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు. సురేష్ ఐసిడిఎస్. అధికారులకు విజ్ఞప్తి చేశారు. నూతన విద్యా విధానం వలన ఐసిడిఎస్ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని దీనివలన. గ్రామీణ స్థాయిలోని. గర్భిణి. బాలింతల కు. మరియు. జీరో టు ఐదు సంవత్సరాల పిల్లలకు దీనివల్ల నష్టం కలుగుతాదని. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఉద్యోగులకే ఎస్సారు బెట్టే ప్రమాదం ఈ సందర్భంగా సురేష్ హెచ్చరించారు. కేంద్ర. రాష్ట్ర. ప్రభుత్వాలు. నూతన విద్యా విధానాన్ని అమలు చేయకుండా. ఇప్పుడున్న పాత పద్ధతిలో కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అదే యెడల అంగన్వాడి టీచర్స్ మినీ టీచర్స్ హెల్పర్స్ చేసే దశల వారి పోరాటానికి సిఐటియు. పూర్తిగా మద్దతు తెలుపుతూ వెందంటూ ఉంటూ దశల వారి పోరాటం చేయవలసి వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా సురేష్ హెచ్చరించారు.





## మహిళా అదృశ్యం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 25.** పాల్వంచ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన వసంత కనిపించడం లేదని ఆమె భర్త గ్యార బాబు ఫిర్యాదు చేసినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. తెలిపిన వివరల ప్రకారం తేదీ 24. 3. 2025. రాత్రి 6 గంటలకు తాము భార్యాభర్తలను చిన్న గొడవ పడగా నా భార్య గ్యార వసంత,( 30 ), మా చిన్న కూతురైన హిరణ్య ను తీసుకొని ఎటో వెళ్లిపోయిందనీ వసంత భర్త అయినా గ్యార బాబు ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేస్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగినదనీ ఎస్సై తెలిపారు.

## మా పంటలు పొలాలను కాపాడండి సబ్ కలెక్టర్ మేడం

మొదటి పేజీ తరువాయి...

పొలాలలో ఎక్కడపడితే అక్కడ డంపులు చేసుకొని రాత్రి వేళల్లో విచ్చలవిడిగా ఇసుక దందా నిర్వహిస్తున్నట్లుగా ఆయన వాపోతున్నారు. ఇసుక దందా నిర్వహించే వారికి తాము అడ్డుగా కర్ర దుంగలను అడ్డుగా వేసినప్పటికీ వాటిని తీసి వేసి ఇసుకను తీసుకెళుతున్నట్లు వాళ్లు చెప్తున్నారు. అంతేకాకుండా రోడ్డు సైతం కాలువలుగా తవ్వినప్పటికీ వాటిని పూడ్చుకొని రాత్రి వేళల్లో ఇసుక దందాను చాలా ఇస్తున్నట్లుగా వారు ఆరోపించారు ఈ విషయంపై కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న సిసి రోడ్లు తదితర వాటికి అనుమతి ఉందని అది కూడా రాత్రివేళలో తరలించేందుకు అనుమతులు లేవని ఆమె స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో నడుస్తున్న ఇసుకను దందా విషయంపై ఆమె స్పందిస్తూ రాత్రి వేళల్లో నడుస్తున్నట్టుగా తెలిస్తే తనకు సమాచారం చేరవేసినట్లయితే స్పెషల్ టీం ను పంపడం జరుగుతుందని ఇసుక దందా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోబడతయని పడతాయని ఆమె స్పష్టం చేశారు.



## రాజంపేటలో ఆరోగ్య మహిళా కార్యక్రమం

**రాజంపేట మార్చి 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డా. విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ, ఋతుసంబంధిత సమస్యలు, గర్భాశయ ఆరోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆరోగ్య మహిళా కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆషా వర్కర్లు, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదిన వేడుకలు

**సదాశివనగర్. మార్చి 25 (ప్రజా జ్యోతి)** సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్డులో ఈరోజు సాయంత్రం మాజీ ఎమ్మెల్యే సురేందర్ జన్మదిన వేడుకలు జరపడం జరిగింది కేక్ కట్ చేసి సీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గైని అనసూయ రమేష్ మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తీగల నాగ గౌడ్ తుక్కోజి వాడి మాజీ ఎంపీటీసీ రమేష్ రావు అలాగే ముడేగం గ్రామ అధ్యక్షులు గంగాధర్ వజ్జ పెల్లి ఉపసర్పంచ్ అలాగే బుచ్చిరెడ్డి తిరుపతి చందు భరత్ పద్మాజి వాడి వాడి గ్రామ అధ్యక్షులు నల్లవెల్లి రాజి రెడ్డి అలాగే వివిధ గ్రామ టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**నాగిరెడ్డిపెట్,మార్చి25(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని రాం ప్రతాప్ థియేటర్ లో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన హృదయ నేత మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,మల్తుమ్మెద సొసైటీ చైర్మన్ దుందిగల్ల నర్సింలు,సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,వెంకట్ రెడ్డి దుర్గారెడ్డి,సంతోష్ గౌడ్,రాజిరెడ్డి,మోతె శ్రీనివాస్,వంశీ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,కాంతరెడ్డి,హన్మంత్ రెడ్డి బాబు రావు లో తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**పాల్వంచ ప్రజాజ్యోతి మార్చి 25.** మంగళవారం ఉదయం ఎలాంటి అనుమతి పత్రాలు లేని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ని లొట్టి వాగు, వాడి గ్రామం వద్ద పట్టుకొని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్య తీసుకొని బడును.